# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారా యణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపిఓ ధనలక్ష్మి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీలను క్షుణ్ణంగా

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 13, ఆగస్టు 2024 | 8 పేజీలు


## దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన..

# ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు**

**ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకల**

విశాలాంధ్ర-మదనపల్లె:- అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గం లోని బీటీ కళాశాల ఎదురుగా ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ నాయకులు మరియు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మ హక్కు అని భారత జాతికి ఎలుగెత్తి నినాదనిస్తూ తరుణంలో పొత్తులలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మొట్టమొదటి జాతీయ విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్ర భాగాన్ని నిలిచిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది మార్క్సిజం, లేనినిజం తన ఊపిరిగా శాస్త్రీయ,సోషలిజం తన గమ్యంగా సెక్యులరీజాన్ని,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడంలో తన కర్తవ్యం అని సమశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 88 సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత,గర్ల్స్ కో కన్వీనర్ గంగారాని, మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్,సహాయ కార్యదర్శి కమలాకర్,మహేష్,శ్రీకాంత్, శ్రీనాథ్, ఉదయ్, భాను ప్రకాష్, రెడ్డి, స్వప్న, సోఫియా, మాధవి, అఖిల ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటం ఏఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు

జి. ఈశ్వరయ్య

విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి..

అప్పుడే ప్రక్షాళన జరుగుతుంది

: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

-వార్త మెయిన్‌లో

## ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

**పోలీస్ అధికారులకు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశం**

విశాలాంధ్ర-కడప: "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు,

-2లో

# హత్యలా .. ఆత్మహత్యలా.!

**- అన్నమాచార్య కళాశాలలో పెరుగుతున్న బలవన్మరణాలు**

**- ఆశలు చంపుకొని.. ఆత్మహత్యలవైపు- మానసిక వికాసంపై కానరాని శిక్షణ**

**- లక్షల్లో ఫీజులు.. రక్షణపై నీలినీడలు- మూడు నెలల వ్యవధిలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య**

విశాలాంధ్ర -రాజంపేట: అమ్మా..నాన్న..నన్ను క్షమించండి.. మిమ్మల్ని వదిలి ఉండలేకపోతున్నా. చదువులో రాణించలేక పోతు న్నా.. మీ ఆకాంక్షలు నెరవేర్చలేకపోతున్నా.. మీతో చెప్పలేను.. నేను ఇక్కడ ఉండలేను అందుకే తనువు చాలిస్తున్నా.. అంటూ లోకం విడిచి పోతున్నారు విద్యార్థులు.. ఇలా ఎందరో తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. రాజంపేట మండల కేంద్రంలోని కొత్త బోయిన పల్లిలో ఉన్నటువంటి అన్నమాచార్య యూనివర్సిటీ ఆత్మహత్యలకు నిలయంగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోటి ఆశలతో విశ్వవిద్యాల యాల్లో అడుగుపెడుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడితో మృత్యు వాతకు గురవుతున్నారు. ఇందుకు బాధ్యత ఎవరిది? మానసిక, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ మరిచిన విశ్వవిద్యాలయం వారిదా, ఒత్తిడి భరించలేని విద్యార్థులదా తప్పు అనేది చర్చనీయాంశంగా మారింది.

ఆ.. యూనివర్సిటీలో ఏం జరుగుతుంది. ఎందుకు విద్యార్థు లు శవాలుగా మారుతున్నా రు. అవి హత్యల లేక ఆత్మహత్యల. పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తులెందుకు చేయడం లేదు. ఆ.. యూనివర్సిటీ ఎక్కడుందో తెలు సా... అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ. అన్నమయ్య జిల్లా అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం

-4లో

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : అన్నం పరబ్రహ్మ స్వరూపమని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షుడు పి. శివారెడ్డి అన్నారు. రాయ చోటి పట్టణం ఊరి బయట పూరి గుడిసెలో ఉన్న నిరుపేదలకు శ్రావణ్ కుమార్ తన తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కులమతాల కతీతంగా నిరుపేదలకు సహాయం చేయడంలో తమ సంస్థ ముందుంటుందన్నారు. దాతలు సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా కంటి వైద్య శిబిరాలు వైద్య ఆరోగ్య శిబిరాలు పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు మందు మాత్రలు తమ సంస్థ ద్వారా ఇప్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్ నాయుడు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–రామసముద్రం: అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం రామ సముద్రం మండలంలో లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముఖ్య అతిథులుగా మదన పల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఓబులేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుం దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్,సహాయ కార్యదర్శి కమలాకర్, రామసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు చరిత,ఇలాహి ఉపాధ్యక్షులు నిరీష, శానుజ, నీతి శ్రీ, కుమారి, మణికంఠ,ఆదర్ష్, లాభాలు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుక

విశాలాంధ్ర– యర్రగుంట్ల: ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ వేడుకలు ఎర్రగుంటలో సోమ వారం ఘనంగా జరిగాయి పట్టణంలోని పాఠశా లల ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించారు ప్రభుత్వ విద్యారంగాన్ని పాల కులు నిర్వీర్యం చేస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యార్థులు పోరాటాలు నిర్వహించి సర్కా రు విద్యను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమం లో ఏరియా కార్యదర్శి శరత్ కుమార్ మండల శాఖ అధ్యక్షులు లీలా కృష్ణతోపాటు నారాయణ కార్తీక్ హాజీ రామ్ తదితరులు పాల్గొన్నారు

## ..సత్వరం పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) పరిశీలించి బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలు సమర్పించిన వారు రాయచోటికి చెందిన పి. రమణా చారి తనకు రెండు కళ్ళు కనిపించకపోవడంతో ప్రస్తుతం నాకు 6 వేలు వికలాంగుల పెన్షన్ వస్తుందన్నారు. ఈ పెన్షన్ 15 వేల రూపాయలకు పెంచవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అలాగే రైల్వేకోడూరు పట్టణానికి చెందిన బి.సుభద్ర సర్వేనెంబర్ 2222లో దాదాపు 10 ఎకరాల తన భూమి నందు నేషనల్ హైవే వారు రోడ్డు వేసేందుకు మార్కింగ్ వేయడం జరిగిందని ఈ భూమికి సంబంధించి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు నష్టపరిహారం మంజూరు చేయించాలని, లక్కిరెడ్డిపల్లె మండలం, కస్తూరిరాజుగారిపల్లెకు చెందిన టి.అంజన్న ప్రమాదంలో తనకు కుడికాలు పోయిందని కృత్రిమ కాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ఇంకా ప్రజల వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, ఐసిడిఎస్ పిడి శశికళ, హౌసింగ్ పిడి శివయ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిరు ఉద్యోగులను బెదిరించడం సరికాదు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర–వేంపల్లి: గత ప్రభుత్వంలో నియ మితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్న (అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మంచినీటి పథకం కార్మికులు, పంచాయతీ , మున్సిపల్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్వచ్ఛభారత్ కార్మికులు చిరుద్యోగులను మానుకో వాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం వేంపల్లి మండల తాసిల్దార్ హరినాథ్ రెడ్డి గారికి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జెసి బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనే యులు, మండల అధ్యక్షులు దస్తగిరి, అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు సరస్వతి, మధ్యా హ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు రియాజ్, స్వచ్ఛభారత్ కార్మిక యూనియన్ నాయ కులు లక్ష్మయ్య, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూని యన్ నాయకులు రామాంజనేయులు లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రోజువారీ వేతనం మీద ఆధారపడి బతుకు తున్న చిరుద్యోగులును అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగిస్తే జీవించడమే కష్టమవు తుంది. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షిం చరన్నారు.. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి పాలన కాలంలో నియమి తులయ్యారనే సాకుతో అనేక జిల్లాల్లో అసంఘటిత రంగ కార్మికులను తొలగించి తమ అనుచరులను నియమించుకుందినేడు అదే విధానాన్ని టిడిపి కొనసాగిస్తుంది. కార్మికుల అక్రమ తొలగింపులు, అమలుకు నోచుకోని హామీలు, ఉద్యమాల నిర్బంధం ద్వారా అణచివేత లాంటి తీవ్రమైన తప్పులు చేసినందునే వైసిపి కి కార్మికులు, ప్రజలు పెద్ద శిక్షే వేశారని టిడిపి గుర్తించాలి. గతంలో ఉద్యమించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలకు మద్దతు ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ చిరుద్యోగులను తొలగించడం ఏం విధానం? రాష్ట్రంలో అధికార పార్టీ నేతల మెప్పు కోసం ఎంతటి చట్టవిరుద్ధమైన పనులనైనా చేయడం, అధికార పార్టీ మారింది కాబట్టి చిరుద్యోగులను తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్‌పై సీఐ దృష్టి

## నలువైపులా కలియ తిరిగిన నరేష్ బాబు

విశాలాంధ్ర- యర్రగుంట్ల: యర్రగుంట్ల సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ బాబు అపరిష్కృతంగా ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ వాహనాల కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్య నెలకొంటున్న విషయం అందరికీ తెలిసిందే సిఐ గా బాధ్యతలు తీసుకున్న నరేష్ బాబు తన సిబ్బంది ద్వారా స్థానిక విషయాలు తెలుసుకొని పలు ప్రాం తాలు సందర్శించారు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫి క్ సమస్య కు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా చర్యలకు ఉపక్రమిం చారు. సిఐ నరేష్ బాబు సోమవారం సిబ్బందితో కలిసి నాలుగు రోడ్లకు నలువైపులా కలియతిరి గారు. రోడ్లపై తోపుడు బండ్లు స్టాండులను ఉంచి వ్యాపారాలు కొనసాగి స్తున్న వారి వద్దకు వెళ్లి ట్రాఫిక్ నియం త్రణకు పలు సలహాలు సూచనలు ఇచ్చా రు. అలాగే దుకాణదారుల కు హెచ్చరికలు జారీ చేశారు. రోడ్లపై ద్విచక్ర వాహనాలు ఉంచడం ద్వారా సమస్య ఉత్పన్నమవుతోందని వాటిని దుకాణాల వద్ద ఉంచకుండా చూసు కోవాలని వారికి సూచించారు. పోలీసు శాఖ ట్రాఫిక్ సమస్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# రోడ్డుపై మురుగునీరు

## కాలువ పొడిగించాలని ఎమ్మెల్యే 'ఆది'కి వినతి

విశాలాంధ్ర–యర్రగుంట్ల: స్థానిక పురపాలిక వలస పల్లె రాస్తా లోని భూగర్భ డ్రైనేజీ కాలువ వంక వరకు పొడిగిం చడం ద్వారా రోడ్డుపై మురుగు నీరు చేరకుండా చూడాలని స్థానికులతో పాటు మూడు గ్రామాల ప్రజలు స్థానిక ఎమ్మె ల్యే చద పి రాళ్ల ఆది నారాయణ రెడ్డికి వినతి చేశారు. వంక వరకు కాలువ లేకపోవడం తో ఈద్గాకు ఇటువైపే మురుగు నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో పరిసర నివాసితులతో పాటు వలసపల్లె, ,తుమ్మలపల్లె, ఎలంకూరు పల్లె గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురుగు కాలువను వంకలోకి నిర్మించడం ద్వారా ఈ అసౌకర్యాన్ని తొలగించే అవకాశం ఉంది. అయితే సంబంధిత శాఖల అధికారులు నిధుల ఖర్చును దృష్టిలో ఉంచుకొని మౌనంగా ఉండిపోయారు. తాత్కాలిక కచ్చా కాలువ ఏర్పాటు చేసి అసౌకర్యాన్ని తొలగించాలని వారు ఎమ్మెల్యే ఆదిని కోరుతున్నారు. ఆ మేరకు ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తగు సూచనలు చేయాలని వారు వినతి చేస్తున్నారు.

### శివాలయంలో ధ్వజ స్థంభం ఏర్పాటు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : శ్రీ భుజంగేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో అర్చకులు గణపతి పూజ, నవగ్రహ పూజ,మంత్రోచ్ఛారణల హోమాలు నిర్వహించి నూతన ధ్వజ స్థంభం పునః ప్రతిష్ఠించారు. పాత ధ్వజ స్థంభం పూర్తిగా తొలగించి దాని స్థానంలో కొత్త ధ్వజ స్థంభం ఏర్పాటు చేసినట్లు ధ్వజ స్థంభం దాత మండల ప్రవీణ్ కుమార్ సోమవారం పాత్రికేయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ జి కొండారెడ్డి, పోలీసు శాఖ తరపున హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య,రెవిన్యూ శాఖ తరపున విఆర్ఓ స్రుజని,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ధ్వజ స్థంభం పూర్తిస్థాయి లో ప్రారంభించే కార్యక్రమ వివరాలను త్వరలోనే అందరికీ తేదీతో సహా తెలి యజేస్తామని పేర్కొన్నారు.

# హెచ్ఐవికి గురికావొద్దు

విశాలాంధ్ర– పులివెందుల: యువత హెచ్ఐ వికి గురికావొద్దని ప్రిన్సిపల్ అమల్‌రాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు కమ్యూ నిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు లయోలా డిగ్రీ కాలేజీ లో సోమవారం హెచ్ఐవి గురించి మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడు తూ ఇంటర్నేషనల్ యూత్‌డే సందర్భంగా సీడీఎస్ ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకముందే జాగ్రత్త చర్యలను పాటించడం మంచిదని తెలిపారు. కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ యువత హెచ్ఐవి కి ఎవరు గురి కాకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. సీడీఎస్ మేనేజరు వలి మాట్లాడుతూ యువత దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సీడీఎస్ సిబ్బంది పుష్పరాజు, శాంతి, మేరీ, పాల్గొన్నారు.

## ...పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాల యానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాల యాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరి పాలన) శ్రీ లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ శ్రీ జి.వెంకట రాముడు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్టలో రెండు షాపుల్లో చోరీ

విశాలాంధ్ర–ఒంటిమిట్ట: ఒంటిమిట్ట బస్టాం డులో మహారాజ ఎలక్ట్రికల్ షాపు, రమేష్‌రెడ్డి జనరల్ స్టోర్‌లో సోమవారం చోరీలు జరి గాయి. ఒక్కో షాపులో సుమారు రూ.3వేలు చొప్పున చోరీకి గురైనట్లు షాపు యజమా నులు మహేంద్ర, రమేష్‌రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేయ గా ఏఎస్ఐ నరసింహాయాదవ్ సంఘటనా స్థలానికి వచ్చి చోరీలు జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా సీసీ కెమెరాలు కూడా పరిశీలించారు.

**CHANGE OF DATE OF BIRTH**

I **VADDI OBULESU** S/O **VADDI BALUDU** R/O D.NO: 5/966; SREE RAM NAGAR; PRODDATUR (TO & MA); YSR (DI); A.P. I SUBMIT IN MY DATE OF **BIRTH 01-01-1989** WRONGLY MENTIONED IN MY PASSPORT NO:- L78335 81 MY **CORRECT DATE OF BIRTH IS 15-07-1991** IN MY ALL CERTIFICATES

## గ్రామాభివృద్ధి కోరుతూ తిరుమలకు పాదయాత్ర

**విశాలాంధ్ర - బద్వేలు :** బద్వేలు మండలం పుటాయిపల్లి పంచాయితీ యూత్ ఆధ్వర్యంలో తిరుమల పాదయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కోరిన కోరికలు కొంగు బంగారంగా విరాజిల్లే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో సమస్త కోరికలు సిద్ధిస్తాయని నమ్మకంతో ఈరోజు వేకువజాము నుంచే మా యూత్ ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర చేపట్టామని మా యాత్ర శ్రీవారిని దర్శించుకునేందుకు ఆ తిరుమలేశుని పాదాల చెంతకు చేరేందుకు ఆయన కృపాకటాక్షాలు మాపై ఉండాలని కోరుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ పాదయాత్రలో బైసాని రవిశంకర్ రెడ్డి, బైసాని ప్రతాపరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి సుబ్బారెడ్డి రఘురాం రెడ్డి రమణ రెడ్డి రాఘవరెడ్డి తదితరులు మొక్కు తీర్చుకునేందుకు ఈ పాదయాత్రలో కొనసాగుతున్నారని తెలిపారు.

## నూతన ఎస్సై భక్తవత్సలంకు అభినందనలు

**విశాలాంధ్ర - సంబేపల్లి :** సంబేపల్లి మండల నూతన ఎస్సై గా శనివారం బాధ్యతలు చేపట్టిన భక్తవత్సలం కు సంబేపల్లి మండల పలు గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు ,సంఘ సేవకులు, వ్యాపారస్తులు మర్యాద పూర్వకంగ కలిసి అభినందనలు తెలియజేశారు. అందులో బాగంగా సోమవారం సంబేపల్లి మండల మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు మండలంలో పలుసమస్యలు మిధ వారితో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ వంగిమల్ల శివప్రసాద్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాటమరాజు, ఎంపిటిసి రామరాజు, కడియాల నాగేశ్వరరావు, టీవీ రమణ, ఎస్సి నాయకులు పెరుమాల్ల, టీడీపి యువ నాయకులు బీదం రమేష్ యాదవ్,లోకేష్ యాదవ్,రెడ్డి శేఖర్, ఠాకూర్ పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో పైకి ఎదిగిన వైవియూ
### 51 నుంచి 100 లోపు ర్యాంకుతో సముచిత స్థానం

**విశాలాంధ్ర-కడప వైవీ యూ :** బోధన పరిశోధన సేవ అనే దృక్పథంతో ఏర్పా టైన యోగి వేమన విశ్వ విద్యాలయం అనతి కాలం లోనే అత్యున్నత ప్రమా ణాలతో పరిశోధనలతో ప్రముఖ విశ్వవిద్యాలయంగా కీర్తిని అందుకుంటుంది. తాజాగా ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)- 2024లో యోగి వేమన విశ్వవిద్యాలయానికి 50నుంచి 100 లోపు ర్యాంకులో నిలిచింది. పరిశోధన అభివృద్ధి, ప్లేస్మెంట్. ఔట్ రీచ్ అండ్ ఇన్ క్లూసివిటీ, పీర్ పర్సెప్షన్ అంశాలను ప్రామాణికంగా తీసుకుని ర్యాంకులను విడుదల చేసింది. దేశంలో స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్ 500 పైన ఉండగా అందులో వైవియు 51 నుంచి వందలో దక్కించు కోవడం విశ్వవిద్యాలయ సమష్టి కృషికి నిదర్శనంగా కనిపిస్తోంది. గతేడాది ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్ 151 నుంచి 200 లో ఉండగా, ఈ ఏడాది అనూహ్యగా ఉన్నత స్థానం పొందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో వైవీయు కంటే కేవలం నాలుగు విశ్వవిద్యాలు మాత్రమే ముందు ఉండడం గమనార్హం. ఉత్తమ ర్యాంకు లభించినందుకు వైవియు విసి ఆచార్యకే కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఐక్యూఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ, అధ్యాపకులు, స్కాలర్లు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛభారత్ కింద కొనుగోలు చేసిన వెహికల్స్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి
## డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మునెయ్య జిల్లా అధికారులకు వినతి

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** కడప నూతన కలెక్టరేట్ సభా భవనంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికారి ఆనంద్ నాయక్‌కు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా స్వచ్ఛభారత్ కింద కొనుగోలు చేసిన విలువైన వెహికల్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వెంటనే పంపిణీ చేయాలని ఇప్పటికైనా నిర్లక్ష్యం విడాలని డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మునెయ్య జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2019 సంవత్సరం ఎన్నికలకు ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం స్వచ్ఛభారత్ కింద చెత్త ఎత్తే వాహనాలను కొనుగోలు చేయడం జరిగింది, ప్రజాధనం ఉపయోగించి కోట్ల రూపాయలు వెచ్చించి కొన్న వాహనాలను కొత్త ప్రభుత్వం వైసిపి గవర్నమెంట్ వచ్చిన తర్వాత తెలుగుదేశం కొనుగోలు చేసిన వెహికల్స్ కావున వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ 2024 సంవత్సరం వరకు కూడా అవి లబ్ధిదారులకు పంచకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది 2019వ సంవత్సరం నుండి నేటి వరకు చెత్త ఎత్తే వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు,వీటికి సంబంధించిన అధికారులు కూడా ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దాదాపు 5 సంవత్సరాలు పూర్తి అయిన చెత్త ఎత్తే కొత్త వాహనాలను ఉపయోగించుకోకపోవడంతో అవి తుప్పు పట్టి పనికిరాకుండా పోతూ ఉన్నవి,ఇప్పటికైనా అధికారులు అప్పట్లో కొనుగోలు చేసిన ఈ స్వచ్ఛభారత్ చెత్త ఎత్తే వాహనాలను తెలుగుదేశం గవర్నమెంట్ మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చింది, కావున వాటిని వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని వారు కోరారు, గత నాలుగైదు సంవత్సరాలుగా అధికారుల దృష్టికి ఈ సమస్య వెళుతున్న గత వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపుగా తెలుగుదేశం కొనుగోలు చేసిన వాహనాలు కావున వారి నవరత్నాల్లో ఈ పథకం లేదు కావున ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ చెత్త ఎత్తే వాహనాలను పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించింది ఈ వైసీపీ ప్రభుత్వము స్పందించకపోవడం ప్రజాధనం దుర్వినియోగం చేయడం దారుణం అన్నారు,ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే పారిశుధ్య కార్మికులకు ఎంతో ఉపయోగపడే ఈ చెత్త ఎత్తే వాహనాలను ఉపయోగంలోకి తీసుకువచ్చి చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా అధికారులకు విన్నవించారు.

## చిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేయొద్దు

**విశాలాంధ్ర-బద్వేలు :** గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్న (అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మంచినీటి పథకం కార్మికులు, పంచాయతీ , మున్సిపల్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్వచ్ఛభారత్ కార్మికులు చిరుద్యోగులను మానుకోవాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకి ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ రోజువారీ వేతనం మీద ఆధారపడి బతుకుతున్న చిరుద్యోగులును అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగిస్తే జీవించడమే కష్టమవుతుందన్నారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ సదుపాయం లాంటివి కూడా అమలు కావడంలేదు. అరకొర వేతనంపై అధారపడి జీవించే ఈ కార్మికులు ప్రభుత్వాలు మారినప్పుడల్లా అభద్రతతో జీవించాల్సి వస్తుంది. అధికార పార్టీ మారింది కాబట్టి చిరుద్యోగులను తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జయ లక్ష్మమ్మ సునీత యూనియన్ నాయకులు ఓబయ్య ఆనంద్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు యువత నడుం బిగించాలి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ళ రూరల్ :** సమాజ సేవ చేసేందుకు యువత నడుం బిగించాలని రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మార్కా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు అధ్యక్షతన అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కారెడ్డి మాట్లాడుతూ చెడ్డ వ్యసనాలకు, మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా తమ జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలన్నారు. రంగసముద్రం ఎంపిటిసి కల్వకురి రమణ మాట్లాడుతూ తాను చదివిన కళాశాలకు తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. యువతకు మేలుకో నేస్తమా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాగలకొండు గురుమూర్తి, రోడ్డు సేఫ్టీ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ రవిశంకర్, మదర్ థెరిస్సా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు రోశిరెడ్డి , పీరారెడ్డి, కిరణ్ కుమార్ అధ్యాపకులు సులోచన, వెంటరావు, ఈశ్వరయ్య, హరిబాబు, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుద్యోగులపై బెదిరింపులు మానుకోవాలి - ఏఐటీయూసీ

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** కార్మికులపై బెదిరింపులు మానుకోవాలని, వారిని తొలగింపు చర్యలకు పూనుకోవడం గాని, వేధింపులకు దిగడం జరిగితే సహించేది లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. తొలగింపు చర్యలు ఆపాలని మండల డిప్యూటీ తహసిల్దార్ సంజీవరెడ్డికి ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న (అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వా క్రా సంఘాల లీడర్లు, స్వచ్ఛభారత్ కార్మికులు చిరుద్యోగులను మాను కోవాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం పోరుమామిళ్ల మండల డిప్యూటీ తహసిల్దార్ సంజీవ్ రెడ్డికి ఏఐటీయూసీ మండల సమితి వినతి పత్రం సమర్పించారు. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలన్నారు. అధికార పార్టీ నాయకులు చేసే వేధింపులు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంగా మారుతున్నాయన్నారు. గతంలో ఉద్యమించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలకు మద్దతు ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ చిరుద్యోగులను తొలగించడం ఏం విధానం? రాష్ట్రంలో అధికార పార్టీ నేతల మెప్పు కోసం ఎంతటి చట్టవిరుద్ధమైన పనులనైనా చేయడం, అధికార పార్టీ మారింది కాబట్టి చిరుద్యోగులను తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, చాంద్ బాషా, భోజన నాయకురాలు రేణుకమ్మ శ్రీనివాసులు, చంద్ర. తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకుంటేనే గ్రామాల అభివృద్ధి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** పంచాయతీరాజ్ చట్టాలపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉంటే గ్రామాల అభివృద్ధి సులువుగా జరుగుతుందని జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఉప మండల అధ్యక్షుడు సి భాష రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో వరప్రసాద్ రావు, ఈవో అండ్ పి ఆర్ ఆర్ డి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలోని రైతు భరోసా కేంద్రంలో ప్రారంభమైంది. ముందుగా డ్రగ్స్ రహిత భారతదేశం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముత్యాల ప్రసాద్, సి భాష, చెన్ను రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

### పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-లింగాల: పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో లోకేస్ అన్నారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయన ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికను తయారు చేయడం, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్తసేకరణ, పొడిచెత్త, తడిచెత్త వేరు చేయడం, వర్మీకంపోస్టు తయారీ విధానం, వాటిని మార్కెటింగ్‌కు చేయు విధానం అలాగే గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలు తదితర అంశాల గురించి వివరించారు. రీసోర్స్ పర్సన్లు కార్యదర్శులకు, సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. మంగళ, బుధవారం కూడా కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

### హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీయే కూటమి నాయకులు వంగల శశి భూషణరెడ్డి, మారెడ్డి భరత్‌రెడ్డిలు కోరారు. హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునందు కొని సోమవారం పులివెందుల మున్సిపాలిటీ నందు హర్ ఘర్ తిరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని కోరారు.'హర్ ఘర్ తిరంగా' ప్రచారం రెండేళ్ల లో జాతీయ ఉద్యమంగా మారిందన్నారు.

### మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మున్సిపల్ మెయిన్ స్కూల్ లో సోమవారం కడప ఎమ్మె ల్యే రెడ్డెప్పగారి మాధ వి విద్యార్థులకు అందించే మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని, భోజన విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించడం జరిగింది. పిల్లలకు అందించే భోజనంలో నిర్లక్ష్యం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్ప ఉన్నారు.

### కస్తూరిబాలో చట్టాలపై అవగాహన



విశాలాంధ్ర - సుండుపల్లె : విద్యార్థినిలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జడ్జి ఆసిఫా సుల్తాన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రానికి సమీ పంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థునికు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. అనంతరం వంటగదిని పరిశీలించారు. అనం తరం తరగతి గదుల ను పాఠశాల ఆవరణాన్ని చూశారు. తాగునీటి సమస్య ఉందని, సమస్య పరిష్కరించాలని విద్యార్థులు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.కె.ఎం హుస్సేన్ పాల్గొన్నారు.

# చెరువు భూమి కబ్జా!

- పరాధీనంలో చెన్నా రాస్ పల్లె చెరువు
- హైవే పనులకు మట్టి తరలింపు-
- పూడికతీత పనులు చేపడతా-
- ఎమ్మెల్యే 'ఆది' సహకారంతో

చెరువు అభివృద్ధి: సర్పంచ్ వాసు



విశాలాంధ్ర -యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామ పరిధిలో గల చెన్నా రాస్ పల్లె చెరువు భూమి కబ్జాకు గురైంది 748 సర్వేనెంబర్ లో 130 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండేది కాల క్రమంలో సమీప గ్రామాలైన తురకపల్లె ,తలపనూరు కు చెందిన పలువురు సుమారు నూరు ఎకరాల మేర ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది తాజాగా ఈ భూమి నుండే మట్టిని తవ్వి ఆరు వరసల జాతీయ రహదారి పనులకు చేర వేస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు పూర్వం చెరువుగా ఉన్న ఈ విలువైన భూమిని ప్రభుత్వ యంత్రాంగం పరిరక్షించక పోవడం దురదృష్టకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి చెరువుల ద్వారా సమీప వ్యవసాయ భూములకు, గ్రామాలలోని బోరు బావుల్లో నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉండేవి ఇలాంటి ఆలోచనతోనే పూర్వీకులు చెరువులను తవ్వించారు అయితే నేటి కాలపు స్వార్థపరులు విలువైన భూములపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతుండడం గమనార్హం.

**చెరువు స్థలంలో పూడికతీత- సర్పంచ్ వాసు:** చెన్నా రాస్ పల్లె చెరువులో పూడికతీత పనులు చేపట్టడం ద్వారా చెరువును పరిరక్షించడంతోపాటు నీరు నిల్వ ఉండేలా చూసేందు కు చర్యలు చేపడతా మని వైకోడూరు గ్రామ సర్పంచ్ కె వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు చెరువు కబ్జాకు గురి కావడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే చది పి రాళ్ల ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గ టిడిపి బాధ్యతలు చది పి రాళ్ల భూపేష్ రెడ్డి సంబంధిత శాఖల అధికారుల సహకారంతో చెరువును అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన వివరించారు.

## హత్యలా.. ఆత్మహత్యలా..?

(మొదటి పేజీ తరువాయి) చదువుతున్న ఎంసీఏ విద్యార్థి పవన్ కళ్యాణ్ రైలు కిందపడి ఆత్మహత్య, సంఘటన స్థలానికి చేరుకున్న రేణిగుంట పోలీసులు, మృత దేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

రాజంపేటలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ ఆత్మ హత్యలు కు నిలయంగా మారింది. గతంలో కూడా చాలామంది విద్యార్థిని, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే చనిపోగా, వాటిపైన ఎటువంటి పూర్తిస్థాయి దర్యాప్తు జరుపకపోగా, ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం పలుకుబడితో అధికారులను లోపర్చుకొని ఎటువంటి దర్యాప్తులు లేకుండా సాదాసీదా పద్ధతిలో మృతుల యొక్క కుటుంబ సభ్యులను కూడా లోపర్చుకొని కేసులు లేకుండా జాగ్రత్త పడుతున్న విద్యాసంస్థల యాజమాన్యం.అయితే సోమవారం పోరుమామిళ్లకి చెందిన పవన్ కళ్యాణ్ అన్న మాచార్య ఇంజనీరింగ్ కాలేజీలో ఎంసీఏ 2 సంవత్సరం చదువుతుండగా ఏమి జరిగిందో ఏమో గాని ఈరోజు 11 గంటల సమయంలో కాలేజీకి సమీపంలోనే హస్తవారం వద్ద రైల్వే ట్రాక్పై పై రైలు కింద పడడంతో మొండ్యం తల వేరు వేరుగా పడి చూసేందుకు కూడా ఒళ్ళు గగ్గులు పట్టే విధంగా మృతదేహం ఉంది.

విషయం తెలుసుకున్న రేణిగుంట పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు బంధువులకు జరిగిన సంఘటనపై సమాచారం అందించడం జరిగింది. పోలీసులు అన్నమాచార్య కళాశాలలో జరుగుతున్న మృతులకు కారణాలు వెతికి కారకులకు సరైన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ప్రజలు కోరుకుంటున్నారు.

**ఆత్మహత్యలతో సంచలనం:** అన్నమాచార్య యూనివర్సిటీలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ప్రస్తుతం అందరి నోటా ప్రధాన చర్చగా మారింది. బిడ్డల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ఇక్కడికి పంపిస్తే తిరిగి విద్యార్థులు విద్య పూర్తి చేసుకొని ఇంటికి వచ్చే వరకు గ్యారెంటీ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. పెద్దల పిల్లలు బలవన్మరణానికి పాల్పడి అదృష్టం బాగుండి ప్రాణాలతో బయటపడితే గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి తీసుకుపోతున్నారు. పేదవాడి పిల్లలైతే వారి మృతదేహం ఇంటికి వచ్చేవరకు యూనివర్సిటీతో పోరాటం చేయాల్సిందే అని విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని అసెంబ్లీ కన్వీనర్ రామజగదీష్ స్వామి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక బీజేపీ కార్యాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం ప్రగతిపథంలో పయని స్తోందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు బాలరాజు శివరాజు, సుబ్బరాజు, వెంకటనరసింహ, కొండయ్య పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణాలకు మోక్షం ఎప్పుడో?

విశాలాంధ్ర-వేంపల్లి: ఉమ్మడి కడప జిల్లాలో కడప- రాజంపేట జాతీయ రహదారి అలాగే వేంపల్లె- రాయచోటి మార్గంలో రహదారి నిర్మాణాలకు మోక్షం ఎప్పుడని రాజ్యసభ మాజీ సభ్యులు తులసిరెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప - రాజంపేట - రేణిగుంట జాతీయ రహదారి అతి ప్రధాన మైన జాతీయ రహదారి. నిరంతరం రద్దీగా ఉంటుం దన్నారు. చెన్నై - ముంబై మహానగరాలను అనుసంధానం చేసే రహదారి అన్నారు. రూ. 2254 కోట్లతో,122 కిలోమీటర్ల పొడవుతో 4 వరుసల రహదారి మంజూరైం దన్నారు. 2023 అక్టోబర్ లో టెండర్ పూర్తయిందన్నారు, ఈ టెండరును లక్ష్మీ ఇంఫ్రా సంస్థ టెండర్ దక్కించుకుం దని, 10 నెలలైనా పనులు మొదలు పెట్టలేదన్నారు. 100 హెక్టార్ల అటవీ భూమికి సంబంధించి అనుమతి రాని కారణంగా పనులు మొదలు పెట్టలేదని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని ఫారెస్ట్ క్లియరెన్స్ తెప్పించి త్వరగా పనులు మొదలు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే వేంపల్లి - రాయచోటి రోడ్డు కడప జిల్లా లో వేంపల్లి - రాయచోటి రోడ్డు ప్రధానమైన రోడ్డు.పులివెందుల నుంచి వేంపల్లి,రాయచోటి మీదుగా కానీ,ప్రొద్దుటూరు నుంచి వేంపల్లి,రాయచోటి మీదుగా కానీ పీలేరు,తిరుపతికి గానీ, లేదా మదనపల్లి, బెంగళూరుకు పోవాలన్నా ఇది ప్రధానమైన రోడ్డు అన్నారు. రోడ్డు విస్తరణ పేరుతో 3సంవత్సరాల క్రితం ముందున్న రోడ్డును,కలవర్టును త్రవ్వేశా రన్నారు. లోపల కాంట్రాక్టర్ చనిపోయారు.పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, వాహన దారులు, డ్రైవర్లు, ప్రయాణికు లు 3 సంవత్సరాలుగా భూలోకం లో యమలోకం చూస్తు న్నారు. ఒళ్ళు హూనమై పోతోంది. వాహనాలు దెబ్బతిం టున్నాయి.గంట పట్టే సమయానికి 2 గంటలు పడుతుంద న్నారు. వైకాపా ఓటమికి రోడ్లను నిర్లక్ష్యం చేయడం ప్రధాన కారణమని తేల్చారు. కాబట్టి చంద్ర బాబు ప్రభుత్వం రోడ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వేంపల్లి - రాయచోటి రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలనీ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### రూ.5116లు విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవా సమితికి నారాయణ కళాశాల యాజ మాన్యం రూ.5116లు విరాళం అందిం చింది. పట్ట ణంలో సేవా సమితి నూతన భవన నిర్మాణం చేపట్టింది. ప్రజాహితం కోసం చేపట్టిన ఈ భవన నిర్మాణం కోసం సేవా సమితి సభ్యులు విరాళాల సేకరణ ప్రారం భించారు. ఇందు లో భాగంగా నారాయణ కళాశాలలో అధ్యా పక బృం దం, విద్యార్థులు సేకరించిన రూ5116ల విరాళాన్ని ప్రిన్సిపల్ సుమన్ కుమార్ సేవా సమితి అధ్యక్షుడు రాజుకు అందజేశారు. భవన నిర్మాణం పట్ల స్పందిం చిన నారాయణ కళాశాల యాజమా న్యానికి రాజు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణానికి ఆర్థికపరంగా సహకరిం చాలని ఆయన కోరారు.

### సర్పంచులకు శిక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆదేశానుసారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ స బా భవనంలో సోమవారం మండలంలోని సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఈవో పి ఆర్ డి రంతులయ్యా తదితరులు పాల్గొన్నారు .

### దళిత మహిళను చితక బాదిన హోటల్ యజమానురాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారికి పక్కన ఉన్న అరబిక్ హోటల్ లో నిరుపేద సుంకేసుల పావని నాలుగు నెలలుగా పని చేస్తుంది. జీతం అడిగినందుకు హోటల్ యజమాను రాలు, అనిత అనే పనిమనిషి కలిసి సుంకేసుల పావనిని పకడ్బందీగా రూములో వేసి తలుపులు అన్ని మూసి వేసి చిత్రహింసలు పెట్టి విచక్షణ రహితంగా కొట్టి దాడి చేయడంతో గాయాల పాలైన సుంకేసుల పావని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది అనంతరం న్యాయం కోసం పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

## ఆర్థికాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు సోమవారం సర్పం చులకు మండల పరిష త్ కార్యాల యంలో మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు ప్రారంభం అయినట్లు ఈ ఓ పి ఆర్డి శేఖర్ నాయక్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీరు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల కు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఆయా గ్రామాల సర్పంచ్లు, కార్యదర్శులు మిగిలిన రోజులు హాజరు కావాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్డి మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ఆదాయం, పలు వివరాలను కార్యదర్శులు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాల న్నారు. పంచాయతీల వివరాలు చెప్పలేని కార్యదర్శుల పై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందు బాటులో ఉండి ముఖ్యమైన పనులపై శ్రద్ధ వహించాలని కోరారు. పారిశుద్ధ్యం పనులపై నిర్లక్ష్యం వహి స్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు,సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## బి.మఠం ఎంపీడీవోగా వెంగమునిరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిషత్ కార్యాలయానికి అభివృద్ధి అధికారిగా వెంగమునిరెడ్డిని జిల్లా కలెక్టర్ జిల్లా సి ఓఅధికారులు ఉత్తరాల మేరకు బ్రహ్మంగారి మఠం ఎంపీడీవో గా వెంగముని రెడ్డి నియమించారు. గతం లో మండలంలో పనిచేసే ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా పుంగనూరు కు బదిలీ కావడం అక్కడినుండి తిరిగి సొంత జిల్లాకు బదిలీ అయి బ్రహ్మంగారి మఠానికి ఎంపీడీవో గా బాధ్యతలు కల్పించడంతో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి ఏవో మల్లికార్జున రావు కలిసిపూలవ నాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీపై వెళ్లి తిరిగి పనిచేస్తున్న మండలానికి అధికారులు ఉత్తరాలు జారీ చేశారని అందులో భాగంగానే తను విధుల్లో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి, జాన్ కెనడి, ఆఫీస్ సిబ్బంది కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ఉత్తమ ఫలితాలు సాధించిన పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లక్కిరెడ్డిపల్లి కోర్టు సివిల్ జడ్జి షేక్ ఫైజునిసా పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర లీగల్ అథారిటీ వారి ఆదేశాల మేరకు స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా వంటగది, తరగతి గదులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలం దరూ వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీ డియట్ వరకు కస్తూరిబా బాలికల విద్యాలయాలలో ప్రభుత్వం అన్ని వసతులు ఏర్పాటు చేసిందని కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తు ఎంచుకోవాలన్నారు. ప్రతిరోజు యోగా, క్రీడలు ఎంతో అవసరం అని తెలిపారు. విద్య అనేది గౌరవాన్ని సంపా దించి పెడుతుందని బాగా చదివి మంచి ఉన్నత పదవులు పొందాలన్నారు. పేద విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వాలు కస్తూరిబా విద్యాలయాలు స్థాపించారని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డిజిటల్ చదువుల తో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాల్యవివాహా లు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు .

# అన్న క్యాంటీన్ పనులను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో నిర్మిస్తున్న అన్న క్యాంటీన్లను శానిటేషన్ పనులను సోమవారం ఇన్చార్జి కమిషనర్ మరియు అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం మార్నింగ్ విజిట్ లో భాగంగా నాగరాజుపేట, ఓల్డ్ బస్టాండ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా నాగరాజు పేట నందు పరిశుద్ధ కార్మికుల హాజరు పట్టికలో పరిశీలిస్తూ శానిటేషన్ సెక్రటరీలో వారు వీధుల నందు ఎటువంటి జాప్యం చేయరాదని పారిశుద్ధ్య కార్మికులతో వారికి కేటాయించిన సమయానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్లకు కేటాయించినటువంటి ఐడీ కార్డ్స్ మరియు బ్యాచ్ లను తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు వారికి ఎటువంటి సమస్యలు ఉండినచో వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద నిర్మాస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క పనులను పరిశీలనలో భాగంగా నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం వారు ఇచ్చినటు వంటి ప్రణాళిక ప్రకారము అన్నా క్యాంటీన్ ను సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. వాటి పనులందు ఎటువంటి జా ప్యం ఉండరాదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి ఆదేశించారు. పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ వాటికి కేటాయించిన తేదీ నాటికి పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయవలసిందిగా ఆదేశిం చారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రేయర్ గ్రౌండ్ కొచ్చు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా త్రాగునీరు మరియు అల్పాహారాలు విషయం నందు ఎటువంటి నిర్లక్ష్య వైఖరి ఉండకూడదని ఇంజనీర్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ. రత్నాల రాజు, ఎంహెచ్ఓ చంద్రశేఖర్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు కీలకపాత్ర పోషించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు కీలక పాత్ర పోషించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎస్ ఐ ఆర్ డి పి ఆర్ విజయవాడ వారి ఆదేశాలపై మండలం లోని గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ ప్రతి గ్రామంలోనూ సర్పంచులు వారి విధులు ఆవశ్యకత గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలోని వీధిలైట్లు, పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ముందుగా గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి, అభివృద్ధికి తోడ్పడాలన్నారు. తాగునీరు, రోడ్లు ముఖ్యమైన సమస్యలపై దృష్టి సారించాలన్నారు. పంచాయితీ సెక్రటరీలు సమస్యల గురించి సర్పంచ్ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి పట్నాయక్, గురు ప్రసాద్ సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## స్కీం కార్మికులపై రాజకీయ వేదింపులు మానుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: ఏఐటీయూసీ. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండల తాసిల్దారులకు వినతి పత్రాలు సమర్పించాలని కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట తాసిల్దార్ మాబు చాంద్ని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు రాజంపేట టౌన్ సెక్రెటరీ సికిందర్ మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బలవంతంగా తొలగించే విధానాన్ని అరికట్టాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని గత ప్రభుత్వంలో చేసిన సమ్మె కాలపు హామీలు అమలు చేయాలన్నారు. ఏఐటియుసి నాయకులు నాగేశ్వరరావు. సుబ్బమ్మ. రెడ్డమ్మ. రాములమ్మ . వెంకట సుబ్బమ్మ రజిని. రమణయ్య. రమణయ్య. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ప్రణాళికలపై సర్పంచులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలలో గ్రామాల వారిగా గ్రామాలలో పారిశుద్ధం తాగునీటి సమస్యలు గ్రామాలకు మౌలిక సదుపాయాలపై సర్పంచులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కూటమి ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం అభివృద్ధి లక్ష్యంతో ముందు కెళ్లాలని మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి ఆధ్వ ర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశా నికి అధ్యక్షు వహించిన మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయ ణరెడ్డి హాజరయ్యారు వీరితో పాటు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామాలలో వర్షాభావ సీజన్లో గ్రామాల పరిశుభ్రంగా ఉం డాలని గ్రామాలలో మౌలిక సదుపా యాలతో పాటు తాగునీటి సమస్యలు వీధి దీపాలు గ్రామీణ ప్రాంతాలలో ఆయన దృష్టి పెట్టాలని ప్రతి సర్పంచ్ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించు కోవాలని గత ప్రభుత్వంలో కొంత నిధులు లోపాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వంలో నిధులను కేటాయిం చడం ఆ నిధులు గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలని వారు పేర్కొన్నారు సర్పంచులు విధుల్లో భాగంగా వ్యవసాయం ప్రజా పంపిణీ పారిశుద్ధం వీధి దీపాలు హాస్పిటల్ పరిశీలన రోడ్ల నిర్మాణం గృహ నిర్మాణాలు అనేక సమస్యలపై కూడా దృష్టి పెట్టచ్చని గ్రామాలలో ఎక్కువ వస్తున్నాయని పంచాయతీ కార్మికుల వ్యవస్థలో పైనఅంత దృష్టి పెట్టాలన్నారు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి, జాన్ కెనడి పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, అంగన్వాడి సూపర్వైజర్ శారద వివిధ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## నవోదయకు 9వ తరగతి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పల్లం రుషశ్విని నవోదయ కు ఎంపిక అయినట్లు ప్రధానోపా ధ్యాయుడు జయన్న తెలిపారు. రాజంపేట లోని నవోదయ విద్యాలయానికి ఎంట్రన్స్ లో చక్కని ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం పట్ల విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆశీర్వదించా రు. బాగా చదివించాల ని తల్లిదండ్రులను సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రమణ, హరికుమార్, అబూబకర్, పల్లం నాగేంద్ర, దేవలా నాయక్ పాల్గొన్నారు.

## కోల్‌కత్తా ఘటనపై జూనియర్ డాక్టర్ల సంఘీభావం

విశాలాంధ్ర :-కడప : కోల్‌కత్తా ఆర్‌జికార్ మెడికల్ కాలేజీలో మహిళా పోస్ట్ గ్రాడ్యు యేట్‌పై జరిగిన దారుణ ఘటనకు నిరసిస్తూ సోమవారం కడప ప్రభుత్వ వైద్య కళాశాల లోని జూనియర్ డాక్టర్లు సంఘీ భావం తెలి పారు. ఇటీవల సంఘటనలు కేసు దర్యా ప్తులో సమగ్రతను అనుమానిస్తు స్పందున, ఈ కేసులో సరైన మరియు పార దర్శక దర్యాప్తు జరగాలని వారు పట్టు బట్టారు. దేశవ్యాప్తంగా వైద్యులకు రక్షణ కల్పించేం దుకు కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దుండగుడిని వీలైనంత త్వరగా శిక్షించకుంటే వైద్యులు నిర వధిక నిరసనకు దిగనున్నారు. బాధితురాలికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఎంపికైన దంపతులకు ఆహ్వానం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఎంపికైన వీరపల్లి వెంకటలక్ష్మి వీరబల్లి రెడ్డిబాబులు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఈ ఆదర్శ దంపతులు ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో ఎర్రకోటలో జరగబోవు స్వాతంత్ర వేడుకల్లో పాల్గొంటా రని ఎంపీడీవో వెంకట రమణా రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి కు చెందిన ఈ దంపతులు ఆరోగ్య విభాగంలో నీతి అభియోగ సంస్థ అందిం చిన సేవలు విరివిగా అందుకున్న వారిలో రెడ్డి బాబు దంపతు లు ఒకరు. ఢిల్లీకి వెళ్లేందుకు వీరికి రాను పోను విమానం టికెట్లు ఢిల్లీలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## పీలేరు సిఐని కలిసిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణానికి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ని సిపిఐ నాయకులు మర్యాదపూర్వం కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు పట్టణంలో శాంతి భద్రతలను కాపాడాలని సామాన్య ప్రజలకు న్యాయం చేసే దిశగా మీరు పని చేయాలని వారు కోరారు. సీఐ యుగంధర్ మాట్లాడుతూ నేను సామాన్య ప్రజానీకానికి కార్మికులకు అండగా ఉంటానని గతంలో చిత్తూరులో పనిచేసేటప్పుడు కూడా మీ సిపిఐ వాళ్లు ప్రజా సమస్యలపై కలిసే వారిని వారికి న్యాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఇక్కడ కూడా అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నరసింహులు, యశోద, కళావతి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో యాంటీ రాగింగ్ డే

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు యాంటీ రాగింగ్‌డేను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవం పెట్టే వాస్తవం అని అన్నారు. ఒకప్పుడు పాఠశాల, కళాశాల అనే బేధం లేకుండా ప్రతి విద్యాలయంలో ఉండేది. దీనికి ఎంతో మంది విద్యార్థులు బలయ్యారు. అందుకే దీన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా చట్టాలు సైతం తీసుకొచ్చారు. కొన్ని రోజుల తర్వాత ఫలితాలు కనిపించాయి. అంతా సక్రమంగా ఉంది అనుటకు ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. దీన్ని అరికట్టడానికి యూజీసీ, ఏఐసీటీఈ లాంటి పలు సంస్థలు అనేక రెగ్యులేషన్స్ తీసుకొచ్చాయి. వాటి పాటించని యెడల శిక్షా అర్హులు అవుతారని ఆయన అన్నారు. ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాల్లో ఎక్కువగా చదవుకున్న వారే మోసపోతున్నారని, వీటి పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడ్వైసర్ ఆం&డి తులసీరామ్ నాయుడు, ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఎవరి పాపం-ఎవరికి శాపం

విశాలాంధ్ర- రామసముద్రం: ఇది ఎవరు చేసిన పాపం ఇది ఎవరికీ శాపమంటూ వాహన దారులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య జిల్లా లోని మండల కేంద్రమైన రామ సముద్రం పుంగనూరు వెళ్లే రహదారి మార్గంలో గుంత ఎం బాడి వద్ద వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలిచిపోయింది ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచి వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది ఆర్అండ్‌బి శాఖ అధికారులు తమకు ఎందుకులే అని ఏమీ పట్టనట్లు చూసి చూడకుండా వ్యవహరించడంపై పలు విమర్శలకు దారితీస్తోంది ఇప్పటికైనా సంబంధిత ఆర్అండ్‌బి ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: ఏఐటియూసి

విశాలాంధ్ర- పీలేరు : కెవి మండలం కెవి పల్లి సెక్టార్ నుంచి 30 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ &హెల్పర్స్ అసోసియేషన్‌లో జాయిన్ అయ్యారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్&హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి తెలిపారు. సోమవారం కెవి పల్లి మండలంలో గ్యారంపల్లి, కెవి పల్లి సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ, నాగేశ్వరి మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ &హెల్పర్స్ అసోసియేషన్ లో అంగన్వాడీలు చేసినందుకు అభినందనలు తెలిపారు. 2023 డిసెంబర్ 12 నుంచి 2024 జనవరి 22 వరకు 44 రోజులు పాటు అంగన్వాడీల సమస్యలపై అంగన్వాడీలు వీరోచితంగా పోరాటం సాగించారని,గత ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కేవలం హామీలతో సమ్మె విరమింపజేశారన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, అంగన్వాడీలకు గ్రాజ్విటీ అమలు చేయాలని కోరారు అంగన్వాడీలకు పెండింగ్లో ఉన్న బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించాలని కోరారు.టిఏ డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, అంగన్వాడీలు సుహాసిని,రూప, శ్రీదేవి, ప్రేమ, సీతా, రమణమ్మ,పద్మజ, రంజిత, మీనా, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ముందస్తు పంద్రాగస్టు సంబరాలు

## విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ -హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో ముందస్తు 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ సంబరాల్లో భాగంగా తొలిరోజైన సోమవారం పట్టణంలోని డిగ్రీ, ఇంటర్మీడియట్ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభమైన ఈ ర్యాలీని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ కూడలి, సిటిఎం రోడ్, సబ్ కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు బస్టాండ్, బెంగళూరు బస్టాండ్, అనిబిసెంట్ సర్కిల్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తొలిరోజు ర్యాలీ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. కళాశాల విద్యార్థులు, కరస్పాండెంట్లు,ఎన్జీవో సంస్థల ప్రతినిధులు త్రివర్ణ ప్రతాకాన్ని, స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల ప్లకార్డులను చేత పట్టుకుని దేశభక్తిని చాటుకున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కనీవిని ఎరుగని రీతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నామన్నారు. ఇందులో భాగంగా నేడు అనగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ ఉంటుందన్నారు. ఇక 14వ తేదీ ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా టిటిడి ఆస్థాన గాయని శోభరాజు నేతృత్వంలో గానం ఉంటుందన్నారు. వేడుకలకు పట్టణ ప్రజలు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానాంబిక కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, వెంకట రెడ్డి, డాక్టర్ ఎన్.సేతు, అపుష్మా జిల్లా అధ్యక్షులు ఎన్.రఘునాథరెడ్డి, సాయి చైతన్య కళాశాల కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి, ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ, జనసేన దారం అనిత, గంగారపు రామ్మూర్తి నాయుడు, మార్పూరి నాగార్జున బాబు, నాగూర్ వలి, రేగడి ప్రసాద్ కుమార్, బీదం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు, మార్పూరి వరుణ్, తమ్మిశెట్టి రామకృష్ణ, బాబా, పూలకుంట్ల హరిబాబు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెవెన్యూ రికార్డులను దగ్ధం చేసిన

## దుండగులను అరెస్టు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు,భూ కబ్జాదారులు కలిసి వారు చేసిన భూ కబ్జాలు, బలవంతంగా పేదల భూములు లాక్కోవడం తదితర అవినీతి, అక్రమాలు బయటపడకుండా, రెవెన్యూ రికార్డులు కాల్చివేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి భూ బాధితులకు సత్వరం న్యాయం చేయాలని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవిన్యూ రికార్డులు దగ్ధం చేసి నేటికీ 21 రోజులు అవుతున్నా కూడా ఇంత వరకు ఏ ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల ముందర నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం బి.కొత్తకోట మండల తహసీల్దార్ కార్యాలయం ముందర, సిపిఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్. మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్ లు మాట్లాడుతూ రికార్డుల దగ్ధం సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి,రాష్ట్ర డిజిపి,సిఐడి చీఫ్ తదితర ఐఏఎస్,ఐపీఎస్ ఉన్నతాధికారులను హుటాహుటిన మదనపల్లె కు పంపడం జరిగిందన్నారు. అనంతరం మండల డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అన్సారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం. అఫ్రఫ్అల్లి,ఎస్. తంబయ్య శెట్టి, హెచ్. షమీవుల్లా, పి.జవహర్ బాబు, ఉత్తన్న, శంకర, అమీర్ పాల్గొన్నారు.

### సచివాలయ సెక్రెటరీల సమస్యలు పరిష్కరించాలి

#### - టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డికి వినతిపత్రం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జిల్లా లోని వార్డు మరియు గ్రామ సచివాలయాల్లో నందు పనిచేయుచున్న వార్డ్ పరిపాలన కార్యదర్శులు సంఘం సభ్యులు కడప పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి భూపేష్ రెడ్డిని కలిసి వారి సమస్యలను తెలియజేశారు. ఈ మేరకు సచివాలయం కార్యదర్శుల విలీనం నేపథ్యంలో వార్డ్ పరిపాలన కార్యదర్శులను మాతృత్వ శాఖ అయినటు వంటి మున్సిపల్ శాఖ నందు విలీనం చేసి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించుటకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర, రఫీ, ఇర్ఫాన్, ప్రవీణ్ మరియు యాకోబులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో నేరాల నియంత్రణకు చర్యలు

#### - హెూటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ సభ్యులతో వన్ టౌన్ సీఐ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె : సమిష్టి కృషితో మదనపల్లె పట్టణంలో నేరాలు నియంత్రణకు చర్యలు చేపడతామని హెూటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ సభ్యులతో వన్ టౌన్ సిఐ చాంద్ బాషా స్పష్టం చేశారు. ఇటీవల సిఐగా బాధ్యతలు చేపట్టిన చాంద్ బాషాను సోమవారం మదనపల్లె హెూటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీకృష్ణ మార్పూరి శశిధర్ రావు,అధ్యక్షులు విజయలక్ష్మి భాస్కర్,రోజా లాడ్జి నాగభూషణం రెడ్డి,జేఎన్ఆర్ గ్రాండ్ జయనారాయణ రెడ్డి, శ్రీనివాస లాడ్జ్ శ్రీనివాసులు,విఎస్ఆర్ గ్రాండ్ సుధాకర్ రెడ్డి,అక్షయ రెస్టారెంట్ గిరి,గణేష్ లాడ్జ్ రమేష్,రాజ్ భవన్ రాజా,ఎస్.వి ప్రసన్న,నరసింహ లాడ్జ్ వంశీ,సెవెన్ హిల్స్ లాడ్జ్ శ్రీనివాసులు,రెడ్డిశేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లాడ్జిల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,లాడ్జిలకు వచ్చి పోయే వారి వివరాలను తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం లాడ్జి అసోసి యేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సీఐ చాంద్ బాషా ఎంతో సమర్దవంతమైన పోలీస్ అధికారి అని కితాబునిచ్చారు.ఆయన వన్ టౌన్ సిఐగా రావడం శుభసూచకమన్నారు. లాడ్జిల నిర్వహణలో పోలీస్ శాఖ సహాయ, సహకారాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వైవియు డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఇన్‌స్టంట్ పరీక్షలు సోమవారం వైవియూలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాల విద్యార్థులు విశ్వ విద్యాలయ కేంద్రంలో హాజరయ్యారు. పరీక్షలను వైవియు ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని సౌకర్యాలతో పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం జరిగిన పరీక్షకు 475 మంది హాజరు కాగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 326 మంది హాజరయ్యారు. వైవియు పరీక్షల విభాగ ముఖ్య పర్యవేక్షకులు ఆచార్య పి.పద్మ, సహాయ పర్యవేక్షకులు డాక్టర్ ముని కుమారి, సిబ్బంది చంద్రమౌళి పాల్గొన్నారు.

## తహసీల్దార్, సీఐలను కలిసిన బాస్ నాయకులు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలానికి నూతనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన పీలేరు మండల తహసిల్దార్ భీమేశ్వరరావుని, పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ని నేడు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు వారి కార్యాలయాల నందు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు అధికారులను రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అధికారులను కోరడంతో, తహసిల్దార్ భీమేశ్వరరావు, సీఐ యుగంధర్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుంట శ్రీనివాసులు, ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, పల్లెపోగు హరినాథ, ఎర్రబల్లి మల్లికార్జున, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల చికిత్స గదిలోకి చేరిన వర్షపు నీరు

### కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేయాలన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణంలో ఆదివారం రాత్రి జోరువాన కురిసింది. ఈ వర్షం వల్ల ఇటీవల సర్వజన బోధనాస్పత్రిలో డాక్టర్ల చికిత్స గదిలోకి వర్షపు నీరు చేరడంతో ఇబ్బందులు తలెత్తాయి. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాష వెంటనే సర్వజన బోధనాస్పత్రిని తనిఖీ చేశారు. డాక్టర్ల గదిలోకి వర్షపు నీరు రావడంతో రోగులకు చికిత్సలు అందించడం ఇబ్బందిగా మారడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేయాలని ఎంఎస్ డాక్టర్ ఎమ్మెస్ రాజుకు ఆదేశాలిచ్చారు. అనంతరం అక్కడ ఉన్న రోగుల్ని మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయా.. మరేమైన ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. అనంతరం రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, ఏమైనా వసతులు అవసరమైతే తన దృష్టికి తీసుకొస్తే వాటిని ఏర్పాటు చేపిస్తానని మెడికల్ సూపరింటెండెంట్ కు తెలిపారు. రెఫరల్స్ ను తగ్గించి సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్య చికిత్స లు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో అవసరమైన మార్పులు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి :సిఐ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు ఆటో డ్రైవర్లు విధి నిర్వాహణలో ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రయాణికులకు సురక్షితంగా చేరవేయాలని,పీలేరు అర్బన్ సిఐ యుగంధర్ ఆటో డ్రైవర్లను సూచించారు.పీలేరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ పట్టణంలో రైల్వే వంతెనలు,రోడ్డు నిర్మాణ పనులు జరుగుతూ ఉండడంతో ఇరుకు రోడ్లగా ఉండడంతో ఆటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకుండా ఆటో స్టాండ్ల వారీగా నిలుపుకొని పట్టణంలో పోలీసులకు, ప్రజలకు సహకరించాలని కోరారు.అలాగే కలికిరి, కల్లూరు, రొంపిచెర్ల నుండి వచ్చే ఆటోలు ఏదో ఒక ఆటో స్టాండ్ ను ఎంచుకొని అక్కడ పార్కింగ్ చేసి ప్రయాణికులతో వెళ్లాలని కోరారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పోలీస్ నెంబర్,లైసెన్స్ తోపాటు యూనిఫామ్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు యస్ ఐ.మల్లికార్జున రెడ్డి, ఏయస్ ఐ మల్లికార్జున, హెూమ్ గార్డ్ ముని రామయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమిని ఇతరులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు

### - మదనపల్లె సబ్ కలెక్టరుకు గట్టు గ్రామ బాధితులు వినతి

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె : బి.కొత్తకోట మండలం,గట్టు గ్రామం, మొటుకుపల్లి పంచాయతీకి చెందిన తాము 30 ఏళ్ల క్రితం గట్టు గ్రామానికి చెందిన ఆలూరి నరసింహ రావు కొనుగోలు చేశామని వారు అభూములకు ఎలాంటి హక్కు పత్రాలు రాసివ్వకపోగా తిరిగి అ భూములు కాజేయడానికి ఆయన కుమారులు సుబ్రహ్మణ్యం,సుధాకర్ బాబు,విజయ్ కుమార్ ఇతరులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు.ఈ మేరకు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు వినతిపత్రాలు అందజేశారు.అలాగే న్యాయం చేయాలని కోరారు. కావున తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి ఆ భూమికి సర్వ హక్కులు కల్పించి,పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# స్కీమ్ వర్కర్స్‌పై వేధింపులు ఆపాలి:ఏఐటియూసి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి చిరుద్యోగులైన ఆశా ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్ల, స్వచ్ఛభారత్, పంచాయతీ కార్మికుల పైన రాజకీయ నాయకుల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. ఏఐటియుఃి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు చెన్నూరు మండల తాసిల్దారు గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా రోజువారి వేతనముతో పనిచేస్తున్న స్కీం వర్కర్లను బలవంతంగా రాజీనామాలు చేయించి రాజీనామాలు చేయకపోతే సరిగా పనిచేయడం లేదని తప్పుడు కంప్లైంట్ ఇచ్చి అధికారులతో స్కీం వర్కర్లను తొలగించాలని రాజకీయ నాయకులు స్కీం వర్కర్ల పైన జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . గత ప్రభుత్వం చేసిన తప్పులే వారి ఓటమికి కారణమని ప్రస్తుతం అలాగే వ్యవహరిస్తే మీకు అదే గతి పడుతుందని అన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఫిబ్రవరి నెల 2024లో ఆశా కార్యకర్తలతో చేసుకున్న ఒప్పందపు హామీలను, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనిడిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లైన ఆశా, అంగన్వాడి మధ్యాహ్న భోజనము, స్కూలు ఆయా ,స్వీపర్లను తొలగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్. అయ్యా వారమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ ఉమామహేశ్వరి, చిన్న అనసూయ. రాజేశ్వరి సులోచన. తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీరు,మురుగునీటితో

## ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

### - మున్సిపల్ అధికారులకు షాజహాన్ బాషా ఆదేశం

విశాలాంధ్ర మదనపల్లె: భారీగా వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో వర్షపునీరు, మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. మదనపల్లిలో సోమవారం తెల్లవారుజామున 60.2 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు,మురుగు నీటితో కలసి రోడ్లపై ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే భారీ వర్షానికి సమస్యాత్మక ప్రదేశాల్లో క్షేత్రస్థా యిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.అలాగే స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా తాత్కాలికంగా యుద్ధ ప్రాతిపదికన ముమ్మర చర్యలకు ఆదేశించారు. ఇందులో భాగంగా శేషప్పతోట,ప్రశాంత్ నగర్,కృష్ణానగర్, సత్యసాయి నగర్,ఎన్టీఆర్ సర్కిల్,బెంగుళూరు రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు. ముఖ్యంగా శ్రీకృష్ణ కళ్యాణ మండపం ఎదురుగా జెసిబి సాయంతో మురుగునీరును తొలగించే కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరం చేసేలా మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పురి శశిధర్ రావు,సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,కౌన్సిలర్ మార్పురి నాగార్జున బాబు,నాగూర్ వలి,తమ్మిశెట్టి రామకృష్ణ,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి,జెసిబి వేణు,జోళపాలెం దేవేంద్ర,దుబ్బిగాళ్ల భాస్కర్,బాబా మరియు టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపుల ఆపాలి

### ఏఐటియుఃి నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి

విశాలాంధ్ర-కడప రూరల్ : గత ప్రభుత్వంలో నియ మితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న (అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మంచినీటి పథకం కార్మికులు, పంచాయతీ, మున్సిపల్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్వచ్ఛభారత్ కార్మికులు చిరుద్యోగులను మానుకోవాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప తాసిల్దార్ నారాయణరెడ్డికి ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి.ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నగర ప్రధాన కార్యదర్శి శాంతమ్మలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు రామాంజనేయులు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ సెక్రటరీ మల్లికార్జున. ఏపీ ఆశా వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నగర నాయకులు ఎస్. సావిత్రి. బి. సుజాత. జి. సరస్వతి. పి.చిన్నక్క నాయకులు అంకుశం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా

## గ్రామ పంచాయతీల అభివృద్ధి:డిఎల్‌పిఓ

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రణాళికాబద్ధంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని డి ఎల్ పి ఓ ఖాదర్ భాష అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో జరగాల్సిన అభివృద్ధిపై ఓ ప్రణాళిక ముందుగానే తయారు చేసుకోవా లన్నారు. ప్రణాళిక ప్రకారం ఆ గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం సర్పంచులు, కార్యదర్శులకు వారి విధులు, నిధులను ఉపయోగించుకోవాల్సిన తీరు గురించి ఆయన వివరించారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు కొనసాగుతా యన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఈఓపిఆర్డి సురేష్ బాబు, ఏ పీ ఎస్ఐఆర్డి అధికారి రమేష్, పలువురు సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్స్‌పై వేధింపులు ఆపాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర- చెన్నూరు : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి చిరుద్యోగులైన ఆశా ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్ల, స్వచ్ఛభారత్, పంచాయతీ కార్మికుల పైన రాజకీయ నాయకుల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. ఏఐటియుసిరాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు చెన్నూరు మండల తాసిల్దారుకి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్. అయ్యా వారమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ ఉమామహేశ్వరి, చిన్న అనసూయ. రాజేశ్వరి సులోచన. తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**విశాలాంధ్ర-రాయచోటి :** ప్రస్తుత సమాజంలో ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించి ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపాలని అన్నమ య్య జిల్లా యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బరాయుడు కోరారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమ వారం అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ఉమ్మ డి కడప జిల్లా స్టెప్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చదువు పూర్తయిన తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడడానికి ప్రభుత్వం యువతకు వివిధ మార్గాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని తన కుటుంబానికి ఆర్థికంగా అండ గా నిలబడి దేశ తలసరి ఆదాయాన్ని పెంచేదానికి దోహద పడాలని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానం దుని జీవితం యువతకు ఆదర్శం అని, యువత నైతికంగా దృఢంగా ఉండి, దేశం కోసం అంకితభావంతో అన్యా యంపై పోరాడి, ప్రశ్నించే ధైర్యం, లక్ష్యసాధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటనమోదుతైనే ఉచిత పంట బీమా

**విశాలాంధ్ర-లింగాల:** ఈ క్రాప్‌లో పంట నమోదైతేనే ఉచిత పంటల బీమా పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయా ధికారి రమేష్ తెలిపారు. సోమవారం బోనాల గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలను తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. 2024 పాత పద్దతిలోనే ప్రభుత్వం ఈ క్రాప్ నిర్వహిస్తోందని, రబీ సీజన్‌కు మాత్రం 2019 సంవత్సరంలో ఉన్న పంట బీమా విధానాన్ని పునరుద్దరిస్తుం దన్నారు. కావున రైతులు ఖరీఫ్ పంటలకు సంబంధించిన ఈ క్రాప్ తప్పని సరిగాచేయించుకోవాలని, వారి పంటల సమాచారాన్ని రైతు సేవా కేంద్రాలకు తెలియజేయాలన్నారు.

## హుండీ చోరీ యత్నం విఫలం

**విశాలాంధ్ర-తొండూరు:** హుండ చోరీ యత్నం విఫలమైన సంఘటన వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూరులో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. తొండూరు శివార్లలో లక్ష్మినరసింహ ఆలయం ఉంది. ఆదివారం స్వాతి నక్షత్రం సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులు పెద్ద ఎత్తున కానుకలు సమర్పించారన్న దురుద్దేశంతో కొంత మంది ఆకతాయిలు ఆదివారం రాత్రి ఆలయం వద్దకు వెళ్లారు. ఆలయం తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. హుండీని పగులగొట్టే ప్రయత్నం ప్రారంభించారు. అయితే ఆ మార్గాన వెళ్తున్న కొంత మంది ఆలయంలోపల శబ్దం రావడాన్ని గ్రహించారు. ఆలయం వద్దకు వెళ్లి చూడగానే వారిని చూసిన ఆకతాయిలు అక్కడ నుంచి పరుగుతీశారు. అంతకు మునుపు అక్కడి సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఇప్పుడు ఆ ఆలయానికి చెంతనే ఉన్న లక్ష్మినరసింహ ఆలయాన్ని ఆకతాయిలు టార్గెట్ చేశారు. దొంగతనం తీరు చూస్తే ఆంజనేయస్వామి ఆలయంలో చోరీకి పాల్పడిన వారే ఈ ఆలయంలో దొంగతనానికి ప్రయత్నించి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఏది ఏమైన ఆలయాల చోరీ సంఘటనను పోలీసులు సవాల్‌గా తీసుకుని ఇటువంటి చోరీలు జరగకుండా దొంగతనానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-రాయచోటి :** జిల్లాలో ఈనెల 20వ తేదీ నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్ములన కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1నుండి 19 సం. వయస్సు లోపల గల పిల్లలు 406121 మంది ఉన్నారన్నారు. వీరందరికీ ఈ నెల 20వ తేదీన అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మింగించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఢీ వార్మింగ్ డే ను ఈ నెల 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందిని జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ జూనియర్ కళాశాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు. 20వ తేదీన మాత్రలు తీసుకోని వారి కొరకు ప్రత్యేకంగా 28 వ తేదీన మాప్ అప్ నిర్వహిం చడం జరుగుతుందని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు వేసుకోవాలన్నారు.

**రెవిన్యూ సదస్సులో పాల్గొననున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు మండలం, మైసూరువారిపల్లె లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి మైసూర్వారిపల్లె గ్రామంలో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో జరుగుతున్న ప్రగతి నివేదికలతో కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. అధికారులందరూ ప్రోటోకాల్ విధిగా పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## శ్రీవాణి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

**విశాలాంధ్ర -రైల్వేకోడూరు:** ప్రయివేట్ పాఠశాలకు ఖండీషన్ లేని స్కూల్ వ్యాన్ లకు అనుమతి ఇచ్చిన సంబంధిత ఆర్టిఓ ను తక్షణం విధుల నుంచి తొలగించి శ్రీవాణి స్కూల్ గుర్తింపు రద్దు చేసి కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదవ్ డిమాండ్ చేశారు.పిల్లలను స్కూల్ కు తీసుకెలుతున్న శ్రీవాణి ప్రయివేట్ స్కూల్ వ్యాన్ బొల్తా పడి 2 తరగతి చదువుతున్న విద్యార్థి భవితరెడ్డి అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన భవితరెడ్డి కి న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ శ్రీవాణి ప్రయివేట్ స్కూల్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.నిరసన కార్యక్రమానికి పోలీసులు చుట్టూ ముట్టినా సిపిఐ, ఏఐఎస్ఎఫ్, డిహెచ్ పిఎస్ లెక్కచేయ కుండా నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ సంద ర్భంగా మాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం పై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ను డిమాండ్ చేశారు.మృతి చెందిన భవితరెడ్డి కుటుంబానికి 25 లక్షలు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి,మండల విద్యాశాఖ అధికారులుకు ప్రయివేట్ హైస్కూల్స్ యాజమాన్యం ఆశచూపి విదిల్చే ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడి విద్యార్దులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

విద్యార్దుల ప్రాణాలంటే ప్రయివేట్ స్కూల్ యాజమాన్యంకు లెక్కలేకుండా పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, డిహెచ్ పిఎస్ నాయకులు డి నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం, ప్రదీప్, వీరేంద్ర, బాలేశ్వర్, మంజునాథ్, తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమాన్ని విరమించారు.శ్రీవాణి స్కూల్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడడంతో పోలీసులు మోహరించారు.

## పనిసర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తున్నాం

**విశాలాంధ్ర-కలసపాడు :** రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ చాలా అసంబద్ధాలతో లోపభూయిష్టంగా ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలుగా సర్దుబాటును బహిష్కరిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) రాష్ట్రనేత పి.రమణారెడ్డి తెలిపారు. సోమవారం కలసపాడులోని మండలవిద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, ఎంఇవోలు పి.ఎం.ప్రేమ సాగర్, ఎస్.మస్తాన్ వలి లకు వినతిపత్రం అందజేసిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ, రకరకాల ప్రయోగాలకు విద్యారంగాన్ని వేదికగా మార్చి,ప్రభుత్వ విద్యారంగం నష్టపోయేలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శేఖర్ బాబు, బాలజోజి, ఎస్వీ. సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ, కె.శ్రీనివాసులు, శివారెడ్డి, బాలరాజునాయక్, కిరణ్ కుమార్, విజయభాస్కర్ రెడ్డి, బాలచెన్నయ్య, గురుప్రసాద్, రామక్రిష్ణారెడ్డి, మస్తాన్, తిరుపతిరెడ్డి, గురయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్రావతి నుంచి నీటిని విడుదల చేయాలి: ఎంపీ అవినాష్‌రెడ్డి

**విశాలాంధ్ర-లింగాల:** రైతులను ఆదుకునే నిమిత్తం చిత్రావతి నుంచి నీటిని విడుదల చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నీటి పారుదలశాఖ సీఈ మల్లికార్జునరెడ్డికి ఫోన్ ద్వారా వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చిత్రావతి నుంచి లింగాల కుడికాల్వ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీఈకి ఫోన్ ద్వారా ఎంపీ అవినాష్‌రెడ్డి వివరించారు. బోరు బావులలో భూగర్బ జలాలు అడుగంటి పోయాయని, నీటి కోసం వెయ్యి అడు గులు బోర్లు వేసినా ఉప యోగం లేద న్నారు. సీబీఆర్‌లో 3.5 టీఎంపీల నీరు ఉందని, వెంటనే ఆ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**విశాలాంధ్ర-పెద్దమండ్యం :** మండలం లోని కలిచర్ల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, (తెలుగు, ఉర్దూ )పాఠశాల లో సోమవారం హైదరాబాద్ కు చెం దిన బెల్లలా పౌండేషన్ వారి ఆధ్వర్యం లో 775 మంది విద్యార్థుల కు నోటు బుక్స్ పంపిణీ చెచారు, కలిచర్ల జడ్పీ హైస్కూల్ చదివిన పురాపువిద్యార్ది సహ కారం తో ప్రతి సంవత్సరం విద్యార్థుల కు నోటుబుక్స్ పంపిణీ చేస్తున్నారు, విద్యార్థుల చదుకోడానికి తసహకారం ఉంటుంది అని బెల్లలా పౌండేషన్ చెం దిన వారు పేర్కొన్నారు, ఈ కార్యక్ర మం లో సాయి నందేవ్ బెల్లలా, రిటెడ్ ఎస్ బి ఐ మేనేజర్ మంగపతి, మదన పల్లి ఆర్యవైశ్య సంగం ప్రెసిడెంట్ ఓం ప్రకాష్,, టెక్సమో సుధాకర్, ఏం ఈ ఓ మనోహర్, మాజీ జడ్పీటీసీ రమేష్, సర్పంచ్ విశ్వనాథ్ మాజీ సర్పంచ్ విజయకుమార్, హెచ్ ఏం లు రామచంద్ర,, రషీద్ బేగం,, ఉపాధ్యా య డు సోమశేఖ్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం
అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444